ఉన్నతస్థానాలకు ఎదగాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్



మాట్లాడుతున్న డీఈఓ రవీందర్

స్టేషన్ మహబూబ్‌నగర్: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రం బండమీదిపల్లిలోని శ్రీసరస్వతీ శిశుమందిరంలో నిర్వహిస్తున్న విభాగ్‌స్థాయి విజ్ఞాన మేళా సోమవారం ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ వివిధ అంశాలపై మాట్లాడారు.. పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రతి విషయంపై ఎందుకు, ఎలా, ఏమిటి అనే రీతిలో కచ్చితంగా ఆలోచించాలన్నారు. విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మేళాలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విభాగ్ అధ్యక్షులు శ్రీనివాసయ్య, శ్రీరాంరెడ్డి, పాలుట్ల యాదయ్య గుప్త, కొరమోని శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, మాధవాచారి, సూర్యనారాయణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మొక్కల పంపిణీ



దేవరకద్ర: మండల కేంద్రంలోని పలు వార్డుల్లో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. హరితహారంలో భాగంగా ప్రతి ఇంట్లో కనీసం ఆరు మొక్కలు నాటాలని సూచించారు. ఈఓ సీత్యానాయక్ సూచించారు.

కాంగ్రెస్ డిక్లరేషన్ బూటకం

నవాబుపేట: కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్లు బూటకమని, వాటితో ఒరిగేది ఏమీలేదని మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, ఎస్టీసెల్ నాయకులు శంకర్‌నాయక్, రాజు, నర్సింహనాయక్ పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో సమావేశంలో మాట్లాడారు. సేవ్యానాయక్, శంకర్, అంబదాస్, వెంకటేష్, పాండు తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

నవాబుపేట: పోమాల్‌కి చెందిన మందుల శ్రీనివాస్(42) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా అతడితో పాటు పదోతరగతి (1997–98) చదివిన మిత్రబృందం సోమవారం బాధిత కుటుంబానికి రూ.53వేలు ఆర్థికసాయం అందించారు. రఘు, రమేష్, వెంకటేష్, నరేష్, శేఖర్, రాము, యాదయ్య తదితరులు ఉన్నారు.

గండేడ్: జానంపల్లికి చెందిన బోయిని శేషమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. కాగా టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేశం సూచన మేరకు మాజీ మండలాధ్యక్షుడు కొమిరె లక్ష్మయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిర్వహణకు ఆర్థికసాయం చేశారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని గోపాల్, సర్పంచ్ రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడికి నివాళి

గండేడ్: బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్యాముల్ రాజ్ చిత్రపటానికి సోమవారం వెన్నాచేడ్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం శంకరయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

టికెట్ కోసం దరఖాస్తు



భూత్పూర్: పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు టి.నరేందర్ గౌడ్ సోమవారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందు కోసం అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేవరకద్ర, జడ్చర్లలలో ఏదీ ఇచ్చినా పోటీకి తాను సిద్ధమన్నారు.

జడ్చర్ల టౌన్: నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్ కోసం సోమవారం దరఖాస్తు చేసుకున్నట్లు ఆ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగళి శ్రీకాంత్ తెలిపారు. ఈనెల 9 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగనుంది. జడ్చర్ల అసెంబ్లీకి శ్రీకాంత్‌తోపాటు మరోఇద్దరు దరఖాస్తు చేసుకున్నారు.

కొనసాగుతున్న దీక్షలు

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని నిర్వహిస్తున్న రిలేదీక్షలు 225రోజులుగా కొనసాగుతున్నాయి. సోమవారం మండల కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మండలసాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె నాలుగోరోజు కొనసాగింది. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నవీన్ కుమార్, ప్రవీణ్‌కుమార్‌లు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు.

పాతవిధానం అమలు చేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి స్థానిక పోలీస్ లైన్‌లో జరిగిన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

మహమ్మదాబాద్: నంచర్ల ఎస్సీకాలనీ రెండు వార్డుల్లో సింగిల్‌ఫేజ్ విద్యుత్‌తో కాలనీవాసులు నానా అవస్థలు పడుతున్నారు. స్థానిక అధికారులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంతో కాలనీ యువకులు నేరుగా మహబూబ్‌నగర్ ఏడీ చంద్రశేఖర్‌కు విషయం తెలియజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన వైరు ఏర్పాటు చేయించి కాలనీలో విద్యుత సమస్యను పరిష్కారింపచేశారు. దీంతో యువకులు కృష్ణ, శ్రీనివాస్, అడివయ్య, పద్మ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

భూత్పూర్‌లో ర్యాపిడ్ ఫోర్స్ కవాతు



ఎల్కిచర్లలో కవాతు నిర్వహిస్తున్న ర్యాపిడ్ ఫోర్స్

భూత్పూర్: రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల భద్రత కోసం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించినట్లు భూత్పూర్ సీఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం పట్టణంతో పాటు అమిస్తాపూర్, ఎల్కిచర్ల గ్రామాల్లో 60 మంది 99 బెటాలియన్ ఫోర్స్‌తో కవాతు చేపట్టారు. ప్రజలలో అభద్రతా భావం తొలగించడమే ధ్యేయమన్నారు. ఇన్‌చార్జ్ డీఎస్పీ రమణారెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు, అడ్డాకుల ఎస్ఐ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను గాలికొదిలేశారు



జడ్చర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

జడ్చర్ల టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను గాలికొదిలేసి మరోసారి అధికారం కోసం తాపత్రయ పడుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నిత్యావసర సరుకుల ధరలు, నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. ఉపాధిహామీ పథకానికి కేటాయింపులు తగ్గించటంతో కూలీల బ్రతుకులు ఆగమాగం అయ్యాయన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జగన్, నాయకులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: జూలపల్లిలో నిర్వహించిన ధర్నాలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నర్సిములు, రాజు, కేశవులు, పాండు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: డీఈఓ కార్యాలయంలో 2018 బదిలీల సందర్భంగా జరిగిన తప్పిదాల కారణంగా ఖాళీగా లేని పోస్టుల్లో కొందరు జాయిన్ అయ్యారని, అటువంటి వారికి వెంటనే రెగ్యులర్ జాయినింగ్, పోస్టింగ్‌లు ఇవ్వాలని టీపీఆర్‌టీయూ నాయకులు అన్నారు. డీఈఓ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీకి నివాళి



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ ఎస్.జగదీశ్వర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు ఎన్పీ వెంకటేశ్, సీజే బెనహర్, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, బి.మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, సాయిబాబా పాల్గొన్నారు.

చంద్రుడిపై మరింత అధ్యయనం అవసరం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: చంద్రుడిపై మరెన్నో అధ్యయనాలు చేయాల్సిన అవసరం ఉందని అనలాగ్ ఆస్ట్రోనాట్ ఆకుల మోహన్‌సాయి పేర్కొన్నారు. జేపీఎన్‌సీలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. పోలాండ్‌లో ఆస్ట్రోనాట్‌గా శిక్షణ పూర్తి చేసుకున్నా ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. చంద్రునిపై ఎలాంటి పరిస్థితులు ఉంటాయో వాటిని నిర్మించి శిక్షణ ఇస్తారని, మొత్తం 6 మంది సభ్యులతో కూడినటీం ఇందులో ఉంటుందన్నారు. వివిధ దశల్లో నిర్వహించే టెస్టుల అనంతరం వీరిని ఎంపిక చేస్తారని తెలిపారు. కళాశాల చైర్మన్ రవికుమార్, ప్రిన్సిపాల్ సుజీవన్, లింగన్‌గౌడ్ కులకర్ణి, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆత్మగౌరవ భవనాలు



మొక్క నాటి నీరు పోస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో కులమతాలకు అతీతంగా అందరికీ ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామని మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. వీరన్నపేటలోని పెద్ద శివాలయం సమీపంలో రూ.14 లక్షలతో నిర్మించిన శ్రీశివానంద జాంగ్ర సంఘం కమ్యూనిటీ హాల్‌ను సోమవారం ప్రారంభించి ఆవరణలో మొక్కలు నాటారు. వివాహాది శుభకార్యాల కోసం రూ.50 లక్షలతో శివాలయం వద్ద పెద్ద షెడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. బైపాస్ పూర్తయ్యాక ఈ ప్రాంతం నుంచి వేగంగా రాకపోకలు సాగించే అవకాశం కలుగుతుందన్నారు. స్థానిక యువతకు ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ఎ.అంజయ్య, కో–ఆప్షన్ సభ్యుడు రామలింగం, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువులో సెయిలింగ్ పోటీలు : మంత్రి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జిల్లా కేంద్రంలోని పెద్దచెరువు దాదాపు సగం వరకు నిండింది. కాగా, సోమవారం మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ శిల్పారామంలో చెక్కుల పంపిణీ అనంతరం మినీ ట్యాంకుబండ్‌తో పాటు చుట్టుపక్కల చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. సగం వరకు నీటితో పెద్దచెరువు కళకళలాడుతుండటం చూసి సంతోషం వ్యక్తం చేశారు. పూర్తిగా నిండిన తర్వాత సెయిలింగ్ పోటీలు చేపడతామన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్ ద్వారా మహబూబ్‌నగర్‌లో జాతీయస్థాయి క్రీడలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.

ఓటు నమోదుపై ప్రత్యేకదృష్టి అవసరం



సమావేశంలో పాల్గొన్న పేట అదనపు కలెక్టర్

కోయిల్‌కొండ: అర్హులైన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని నారాయణపేట అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీఓ రాంచంద్రయ్య ఆదేశించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బూత్‌స్థాయి అధికారి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంపై ప్రత్యేకదృష్టి అవసరమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భరత్‌గౌడ్, ఎంపీడీఓ జయరాములు, డిప్యూటీ తహసీల్దార్ మురళీ, ఎంపీఓ నజీర్, ఏపీఓ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్ కృష్ణయ్య ఓటరు జాబితా సవరణపై బీఎల్ఓలకు సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. ఆర్ఐ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

బాలానగర్: ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని డిప్యూటీ జెడ్పీ సీఈఓ మొగులప్ప సూచించారు. లేనిపక్షంలో మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. సోమవారం బాలానగర్ ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించిన ఆయన ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు.

జేపీఎస్‌ల పనితీరుపై ఆరా


బాలానగర్: జేపీఎస్‌ల రెగ్యులరైజేషన్ కార్యక్రమంలో భాగంగా బాలానగర్ మండలంలోని పలు గ్రామాలను అధికారులు సందర్శించారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ యాదయ్య, జిల్లా అధికారులు డీపీఓ వెంకటేశ్వర్లు, డీటీసీ డీఎస్పీ రామారావుతో కలిసి జేపీఎస్‌ల పనితీరుపై ఆరాతీశారు. వారి వెంట ఎంపీఓ విజయకుమారీ ఉన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి ఏర్పాట్లు



కోయిల్‌కొండ: మండలంలోని శ్రీరామకొండ ఆలయ పునఃనిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఈనెల 6న శంకుస్థాపన చేస్తారని అర్చకులు రాఘవేందర్‌రావు తెలిపారు. సోమవారం ఆలయ నిర్వాహకులు, ఎస్ఐ విజయ్‌భాస్కర్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరైనట్లు వివరించారు.


ప్రమాదబీమా సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందుకున్న బాధితురాలు

భూత్పూర్: డ్రైవింగ్ లైసెన్స్ కల్గి ఉన్న వాహనదారులు ప్రమాదబీమా సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఎ.రవికిశోర్ అన్నారు. సోమవారం కొత్తూర్‌కు చెందిన బోయిని శంకర్ భార్య అలివేలుకు రూ.20లక్షల చెక్కును అందజేసి మాట్లాడారు. శంకర్ భూత్పూర్ బ్రాంచిలో రూ.1,000 ప్రమాదబీమా చేశాడని, ఈ ఏడాది మే 15న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడని అన్నారు. దీంతో బీమాకు సంబంధించిన చెక్కును ఆయన భార్యకు అందించినట్లు వివరించారు. మూసాపేట మేనేజర్ గోపాల్ నాయక్, స్థానిక మేనేజర్ లోకేష్ రెడ్డి ఉన్నారు.

మండలస్థాయి పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

దేవరకద్ర: కౌకుంట్లలో సోమవారం మండలస్థాయి క్రీడలు ప్రారంభం అయ్యాయి. పేరూర్, అప్పంపల్లి, ముచ్చింతల, ఇస్రంపల్లి, పుట్టపల్లి తదితర పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఎంపీటీసీ కిష్టన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శివరాజు, సామాజికవేత్త షేక్ అబ్దుల్, నాయకులు పాల్గొన్నారు. అప్పంపల్లికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులకు సామాజిక వేత్త షేక్ అబ్దుల్ జహంగీర్ క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు.

12 నుంచి పోటీలు

బాలానగర్: మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ మెర్సీఫ్రెంచ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12, 13వ తేదీల్లో పోటీలు ఉంటాయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు వివరించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



మిడ్జిల్: బోయిన్‌పల్లిలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో సోమవారం వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామస్తులు కలిసికట్టుగా ఆలయం నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారన్‌రెడ్డి, ఎంపీపీ సుదర్శన్, వైస్‌ఎంపీపీ తిరుపతమ్మ, నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న డీకే అరుణ

గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయాన్ని సోమవారం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వైఎస్ ఎంపీపీ తిరుపతమ్మ, అధ్యక్షుడు నరేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విగ్రహాల అందజేత

అడ్డాకుల: కందూర్ రామలింగేశ్వరస్వామి ఆలయానికి మండల ప్రజాపరిషత్ సూపరింటెండెంట్‌గా శివప్రసాద్ సోమవారం సరస్వతి, నటరాజ్ విగ్రహాలను, టేబుల్ ఫ్యాన్‌ను ఎంపీపీ నాగార్జున్‌రెడ్డితో కలిసి అందజేశారు. శ్రావణ సోమవారం కావడంతో ఆలయానికి భక్తుల రాక పెరిగింది. భక్తులకు కందూరుకి చెందిన లక్ష్మీనారాయణగౌడ్ అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, ఈఓ రాజేశ్వరశర్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

చేయూతనివ్వాలని స్వర్ణకారుల ధర్నా



జడ్చర్ల టౌన్: రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణకారులు తమ దుకాణాలను మూసివేసి ధర్నా నిర్వహించారు. కార్పొరేట్ దుకాణాల వల్ల ఉపాధి కోల్పోతున్న తమకు ప్రభుత్వం చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. వివాహానికి అవసరమైన పుస్తెలు, మెట్టెలు, ప్రధానపు ఉంగరాలు వంటివి కేవలం స్వర్ణకారులే తయారు చేసేలా ప్రభుత్వం జీఓ తీసుకురావాలని నినదించారు. అదేవిధంగా అకాల మరణం పొందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, చేనేత వారి మాదిరిగా రూ.5వేలు పింఛన్ ఇవ్వాలని కోరారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో మోసీన్ తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు: నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ మేరకు షోటోకాన్ అర్బన్ అధ్యక్షుడు ఎస్‌కే.మోసీన్ సోమవారం వివరాలు తెలియజేశారు. విద్యార్థులను ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినందించారు. ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, మాస్టర్ ఫహీం విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- నంచర్ల గురుకులను సందర్శించిన ఆర్‌సీఓ
- భోజనం తదితర సౌకర్యాలను పరిశీలన



ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటున్న ఆర్‌సీఓ

మహమ్మదాబాద్: విద్యార్థుల ఆరోగ్య సంబంధ విషయాల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ రాణి హెచ్చరించారు. సోమవారం నంచర్ల గురుకుల పాఠశాలను సందర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులతో మాట్లాడారు. బల్సుర్‌గొండ తండాకు చెందిన వెన్నెల తీవ్రమైన గజ్జి తామరతో బాధపడుతుండగా ఆమె తండ్రి ఇంటికి తీసుకెళ్లిన విషయమై హెల్త్ అసిస్టెంట్‌ను, సిబ్బందిని ఆరాతీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ ఏఎన్ఎంను వివరణతో కూడిన లెటర్ ఇవ్వాలని ఆదేశించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారితో కలిసి భోజనం చేశారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను వెంటనే పరిశీలించి ఎప్పటికప్పుడు చికిత్సలు చేసి మందులను పంపిణీ చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ వెంకటమ్మ సిబ్బంది ఉన్నారు.

తడిసి ముద్దయిన పాలమూరు



జిల్లాకేంద్రంలో గొడుగులతో వెళ్తున్న విద్యార్థులు



అడ్డాకుల పెద్దవాగులో కొనసాగుతున్న వరద

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా ఓ మోస్తరు వర్షం కురిసింది. కొంత సమయం తెరిపి ఇచ్చినా తిరిగి ప్రారంభమయ్యింది. దీంతో ప్రధాన, అంతర్గత రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జడ్చర్ల–రాయచూర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–167) పై ముఖ్య కూడళ్లలో ఉదయం, సాయంత్రం వేళ వాహనాలు బారులు తీరాయి. కొన్ని నిమిషాల పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పట్టణంలోని ఓపెన్ నాలాలు పొంగి పొర్లాయి.

అడ్డాకుల: మండలంలోని పెద్దవాగులో వరద కొనసాగుతోంది. చెక్‌డ్యాంలు నిండుగా ప్రవహిస్తున్నాయి. కందూర్ స్టేజీ వద్ద వాగు నుంచి నీళ్లను గుడిబండ చెరువుకు తరలిస్తున్నారు. కొమిరెడ్డిపల్లి వద్ద కాల్వ ద్వారా మూడు గ్రామాల చెరువులకు నీళ్లు వెళ్తున్నాయి. శాఖాపూర్ శివారులోని పెద్దవాగులో కొత్తగా నిర్మాణం చేపట్టిన చెక్‌డ్యాం వద్ద పనులు నిలిచిపోయాయి. వరద దాటికి చెక్‌డ్యాం నిర్మాణం కొంత కొట్టుకుపోయినట్లు తెలిసింది. కందూర్ వైపు నుంచి లోకసముద్రం ద్వారా శాఖాపూర్ చెరువుకు వరద వస్తోంది. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా అడ్డాకుల పెద్ద చెరువు వరకు ఏర్పాటు చేసిన కాల్వ ద్వారా ఖిల్లాఘనపురం మండలాల్లోని చెరువులకు నీళ్లు వెళ్తున్నాయి. అడ్డాకుల చెరువుకు రావడానికి సమయం పట్టొచ్చని తెలుస్తోంది.

ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు సన్మానం

జడ్చర్ల టౌన్: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండల ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించనున్నట్లు ఎంఈఓ మంజులాదేవి తెలియజేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరు కానున్నట్లు వివరించారు. ఎంపికైన వారిలో జి. మాధవి, ఉమాదేవి, బి. శ్రీనివాసులు, అరుంధతి, పి. రేణుక, ఎన్. రాధ, వి.మాధవి, పి. అర్చన, బి. రవీందర్‌రెడ్డి, ఎస్.నరేష్‌గౌడ్, యం. రమాదేవి, అంజుమ్ అఫ్షాన్, డి.కామల్‌రాజు, ఎస్.కృష్ణ, పి.శంకర్ తదితరులు ఉన్నారు.

మిడ్జిల్: మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా వినోద్‌కుమార్, గౌతమి, విజయభాస్కర్, విజయ్, సుజాత, కృష్ణమ్మ, సుమరంజిని, సుమిత్ర, రాజలక్ష్మి, రమేష్ తదితరులను ఎంపిక చేసినట్లు ఎంఈఓ మంజులాదేవి తెలిపారు.

జడ్చర్ల టౌన్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో మండలంలో నలుగురికి చోటు దక్కింది. వీరిలో ఎస్.చంద్రకళ, పురుషోత్తం యాదవ్, థారాసింగ్, ఫర్హానకియా ఉన్నారు. వీరిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

వ్యక్తి అదృశ్యం కేసునమోదు

రాజాపూర్: మండల పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. రాయపల్లికి చెందిన మల్లేష్ (40) ఆదివారం ముదిరెడ్డిపల్లి వద్ద కటింగ్ చేసుకుని వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల బంధువుల ఇళ్లలో వెతికారు. ఫలితం లేకపోవడంతో సోమవారం భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు.

తహసీల్దార్ సెల్‌ఫోన్ రికవరీ

రాజాపూర్: చోరీకి గురైన సెల్‌ఫోన్‌ను సాంకేతిక ఆధారంగా రికవరీ చేసిన పోలీసులు బాధిత వ్యక్తికి సోమవారం అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. అనంతపూర్ జిల్లాకు చెందిన తహసీల్దార్ సంజీవరెడ్డి సెల్‌ఫోన్ పదిరోజుల క్రితం చోరికి గురైంది. దీంతో అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఫోన్ రాజాపూర్‌లో ఉందని సాంకేతిక ద్వారా గుర్తించగా ఇక్కడి పోలీసులు రికవరీ చేశారు. హెడ్‌కానిస్టేబుల్ క్రిష్టారెడ్డి, కానిస్టేబుల్ వెంకట్‌రాములు సోమవారం అనంతపూర్ నుంచి సంజీవరెడ్డిని పిలిపించి ఫోన్ అప్పగించారు.